విద్యా సమాచారం

ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి

గద్వాల, జనవరి 18 : మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని మైనార్టీ గురుకుల బాలికల(ఇంగ్లిష్‌మీడియం) పాఠశాలలు, కళాశాలల్లో 2024-2025 విద్యాసంవత్సరానికి 5, 7, 8వ తరగతి, ఇంటర్ ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్‌ఈసీ ఫస్టియర్‌లో ప్రవేశ పొందడానికి విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆ శాఖ అధికారి ప్రసాద్‌రావు గురువారం ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్‌లో ఫిబ్రవరి 6వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆఫ్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు నేరుగా గద్వాల, అలంపూర్ మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాలల్లో ప్రకటించిన తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు 7207998985, 90003605 92,7331170289నెంబర్లును సంప్రదించాలని కోరారు. ఆన్‌లైన్‌లో www.tmr eis.telangana.cgg.gov.inలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

గడువు పొడిగింపు

గద్వాల, జనవరి 18 : వీటీజీసీఈటీ 2024-2025 విద్యాసంవత్సరానికి టీఎస్‌డబ్ల్యూఆర్, టీటీడబ్ల్యూఆర్, ఎంజేపీ, టీబీసీడబ్ల్యూఆర్, టీఆర్‌ఈఐ సొసైటీలో 5వ తరగతిలో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకునేందుకు గడువు ఈనెల 20వ తేదీ వరకు పొడిగించినట్లు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురకుల ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ గురువారం ప్రకటనలో తెలిపారు. ఇది వరకు దరఖాస్తు చేసుకోని అభ్యర్థులు ఉంటే వెంటనే ఆన్‌లైన్‌లో దరఖాస్తుచే సుకొనిదర ఖాస్తులను తమకు అందజేయాలని కోరారు.

పునః ప్రారంభమైన పాఠశాలలు

వనపర్తి టౌన్, జనవరి 18 : సంక్రాంతి సెలవులు బుధవారం ముగియడంతో గురువారం జిల్లాలోని పాఠశాలలు పునః ప్రారంభమయ్యాయి. మొదటి రోజు పాఠశాలలకు విద్యార్థుల హాజరు శాతం తక్కువగా నమోదైంది. నేటి నుంచి హాజరు శాతం పెరిగే అవకాశం ఉంది. హాస్టళ్లలో ఉండే విద్యార్థులు హాస్టల్‌కు చేరుకుంటున్నారు. జిల్లాలోని వివిధ గ్రామాలకు వెళ్లిన విద్యార్థులు తల్లిదండ్రులతో తిరిగి జిల్లా కేంద్రానికి చేరుకోవడంతో బస్టాండ్ ప్రాంగణంలో రద్దీ నెలకొంది.

వందశాతం ఉత్తీర్ణత సాధించేలా కృషిచేయాలి

ఖిల్లాఘణపురం, జనవరి 18 : రానున్న వార్షిక పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులను సిద్ధం చేయాలని సీఆర్పీ అర్జున్ అన్నారు. మండలకేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో వారాంతపు పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రాలను ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులకు హెచ్ఎం శ్రీనివాసులుతో కలిసి గురువారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులు క్రమం తప్పకుండా విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి వారిలోని సామర్థ్యాలను వెలికితీసి వార్షిక పరీక్షలకు సిద్ధం చేయాలన్నారు. ప్రణాళికాబద్ధంగా విద్యార్థులతో చదివించి అన్ని పాఠశాలల్లో వందశాతం ఉత్తీర్ణతను సాధించేలా కృషి చేయాలన్నారు.

మైనార్టీలకు వరం గురుకుల పాఠశాలలు

ఉండవెల్లి, జనవరి 18: మైనార్టీల పిల్లలకు గురుకుల పాఠశాలలు వరంగా నిలిచాయని మైనార్టీ గురుకుల పాఠశాల బాలికల ప్రిన్సిపాల్ పద్మలత పేర్కొన్నారు. మండల కేంద్రంలో నాలుగో తరగతి నుంచి ఐదో తరగతి ప్రవేశం కోసం ఇంటింటికీ వెళ్లి మైనార్టీ గురుకుల పాఠశాలలో బాలికలను చేర్పించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న వసతులు, విద్యాబోధన, భోజన వసతులు, విద్యార్థులు సాధిస్తున్న విజయాలను ప్రత్యేక కరపత్రాలు ముద్రించి పంపిణీ చేశారు. ఎవరికీ ఎలాంటి సందేహాలు ఉన్న ప్రిన్సిపాల్ ఫోన్ నెంబర్ 7995057916, 9000360592నుసం ప్రదించవచ్చని పేర్కొన్నారు.

కొత్తకోట మండలంలో..

కొత్తకోట, జనవరి 18 : గురుకుల పాఠశాల ప్రవేశం కోసం ఈనెల 20వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణ గడువు పొడిగించినట్లు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మాలతి, దయాకర్, మైనార్టీ కళాశాల ప్రిన్సిపాల్ ఖదీర్ వేర్వేరు ప్రకటనలో పేర్కొన్నారు. 2023-24సంవత్సరం కోసం 5వ తరగతి, ఇంటర్ ప్రవేశం కోసం ఈ దరఖాస్తులను పొడిగించినట్లు వారు తెలిపారు. ఈనెల 20వ తేదీన ఆన్‌లైన్‌లో దరఖాస్తులుచే సుకొని సంబంధిత పత్రాలను ఆయా కళాశాలలో అందజేయాలన్నారు.

కళాకారులు లైవ్ సర్టిఫికెట్ అందజేయాలి

వనపర్తి, జనవరి 18 : సాంస్కృతిక శాఖ ద్వారా పెన్షన్ పొందుతున్న వృద్ధ కళాకారులు ఈనెల జనవరి 31వ తేదీ లోగా తమ లైవ్ సర్టిఫికెట్ డీపీఆర్‌వో కార్యాలయంలో అందజేయాలని జిల్లా పౌర సంబంధాల అధికారి సీతారాం గురువారం ప్రకటనలో తెలిపారు. ప్రతి ఏడాది జనవరిలో అందజేయాల్సిన లైవ్ సర్టిఫికెట్‌ను కొంతమంది వృద్ధ కళాకారులు మాత్రమే ఇప్పటి వరకు ఇచ్చారని, ఇంకా మిగిలిన వాళ్లు జనవరి 31లోగా అందజేయాలని కోరారు. లైవ్ సర్టిఫికెట్ కోసం వృద్ధ కళాకారులు తమ ఆధార్ కార్డు తీసుకొని నేరుగా జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయానికి వచ్చిన అక్కడే కళాకారుని చూసి డీపీఆర్‌వో స్వయంగా లైవ్ సర్టిఫికెట్ జారీ చేస్తారని తెలిపారు. లైవ్ సర్టిఫికెట్ ఆధారంగా మాత్రమే ప్రతి నెలా పెన్షన్ వారి ఖాతాలో జమచేస్తారని తెలిపారు.

పదోపటాలంలో ఘనంగా స్పోర్ట్స్‌మీట్

క్రీడాకారులనుప రిచయంచేసు కుంటున్నకమా ండెంట్‌సా ంబయ్య

ఎర్రవల్లి చౌరస్తా, జనవరి 18: ఎర్రవల్లి చౌరస్తా మండలంలోని పదో పటాలంలో గురువారం కమాండెంట్ సాంబయ్య ఆధ్వర్యంలో బెటాలియన్ స్పోర్ట్స్‌మీట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమాండెంట్ స్పోర్ట్స్‌మీట్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్పోర్ట్స్‌మీట్ సందర్భంగా పదోపటాలం సిబ్బంది ఓపెనింగ్ సెర్మణీ కవాతు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కమాండెంట్ మాట్లాడుతూ.. మొత్తం 150పైగా పోలీస్ సిబ్బంది, ఆఫీసర్స్ పాల్గొన్నారని తెలిపారు. అదేవిధంగా ఈ స్పోర్ట్స్‌మీట్‌తో పదోపటాలంలో పండుగ వాతావరణం నెలకొందని, క్రీడలు మనిషికి మానసిక ఆనందాన్ని, ఉత్సాహాన్ని కలిగిస్తాయని, ఆటలు ఆడడంతో ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా జీవిస్తారని తెలియజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్‌లు నాగభూషణం, సాంబశివరావు, ఆర్ ఐలు,వెం కటేశ్వర్లు, రాజు, ఆర్‌పీ సింగ్, గోపాల్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

URGENT REQUIRED

★ఉద్యోగం లేక ఏం చెయ్యాలో అర్థం కాని పరిస్థితిలో ఉన్నారా? అయితే ఈ అవకాశం మీకే మీ స్మార్ట్ ఫోన్ ను ఉపయోగించి ఇంటి వద్దనే ఉంటూ పార్ట్ టైమ్ గా లేదా ఫుల్ టైమ్ గా వర్క్ చేసుకొనవచ్చు, పార్ట్ టైమ్- 15000/-, ఫుల్ టైమ్ - 20000/- + మరిన్ని వివరాలకు వాట్సాప్ మెసేజ్ లేదా కాల్ చేయండి, Call or Whatsapp: 7032101190, 7569317474

ముఖ్య గమనిక: ఈ అవకాశం సీరియస్ పీపుల్స్ కి మాత్రమే.

NT- MBNR

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.

NT-319415-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

DOCUMENT MISSING

శ్రీ మారేడు చిన్న వెంకట సుబ్బయ్య తండ్రి మారేడు సుంకన్న, వనపర్తి టౌన్, వనపర్తి జిల్లా, Document No. 18314/2018 సర్వే నెంబర్ 33/A/4 Plot No. 1393. 259 గజాలు గల ఒరిజినల్ డాక్యుమెంట్ వనపర్తి బస్టాండ్‌లో పోయినది ఎవరికైన దొరికినచో ఈ క్రింది నెంబర్‌కు సంప్రదించగలరు. 7981013566

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

- దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి
- అభివృద్ధి పనుల పరిశీలన
- కల్యాణలక్ష్మి, రైతుబంధు చెక్కుల పంపిణీ



లబ్ధిదారులకుకలా ్యణలక్ష్మిచెకు ్కలుఅం దజేస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి, ఎంపీపీ పద్మావతి

కొత్తకోట, జనవరి 18 : మండలంలోని పెండింగ్ సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులకు ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి సూచించారు. పట్టణంలోని 1వ వార్డులో చెరువు కాల్వ, గ్రామ పంచాయతీ భవనం, బాలుర, బాలికల ఉన్నత పాఠశాల, ఇంటిగ్రేటేడ్ మార్కెట్‌యార్డు, సంత బజార్‌ను గురువారం ఆయన పరిశీలించారు. కొంత కాలంగా 1వ వార్డులో చెరువు కాల్వలో పూడిక తీయకపోవడంతో మురుగు నిలిచి దుర్గంధం నెలకొందని, దోమలు వ్యాప్తి చెంది అనారోగ్యాలకు గురవుతున్నట్లు కాలనీవాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. మూడో వార్డులో తాగునీటి సమస్య నెలకొందని, బాలికల, బాలుర ఉన్నత పాఠశాలలో మన బస్తీ మన బడి కార్యక్రమం ద్వారా త్వరితగతిన భవన నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులకు, గుత్తేదారులకు ఆదేశించారు. సంత బజార్‌కు స్థలం కేటాయింపుతో పాటు 30పడకల దవాఖానకు గానూ 50 పడకల దవాఖానకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. అనంతరం 86 మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సుకేశిని, తాసీల్దార్ బాల్‌రెడ్డి, కౌన్సిలర్లు జయమ్మ, పద్మ, సంధ్య, ఎంపీడీవో రవీందర్‌బాబు, ప్రశాంత్, వేముల శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణారెడ్డి, బీచుపల్లి, శేఖర్‌రెడ్డి,నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

మదనాపురం, జనవరి 18 : దేవరకద్ర నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. మండలంలోని 34మంది కల్యాణలక్ష్మి, 10మందికి రైతుబీమా చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని తాసీల్దార్ అబ్రహం లింకన్, ఎంపీడీవో నాగేంద్రం ఆధ్వర్యంలో ఎంపీడీవో సమావేశ మందిరంలో గురువారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి, ఎంపీపీ పద్మావతి, వైస్ ఎంపీపీ యాదమ్మ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ రాంనారాయణ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లాఅభి వృద్ధికిఅధి కారులుక ృషిచేయాలి

అధికారులతో మాట్లాడుతున్నకలె క్టర్ సంతోష్

- జోగుళాంబ గద్వాల కలెక్టర్ సంతోష్‌కుమార్

గద్వాల,జనవరి 18 : అధికారులందరూ సమిష్టి కృషి చేస్తే జిల్లాను ప్రగతి పథంలోకి తీసుకెళ్లాలని కలెక్టర్ సంతోష్‌కుమార్ అన్నారు. కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, అన్ని శాఖల జిల్లా అధికారులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి చెందాలంటే అందరి సహకారం అవసరమన్నారు. అధికారులు అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించే బాధ్యత జిల్లా అధికారులపై ఉందన్నారు. ఎవరి శాఖను వారు ప్రక్షాళన చేసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా ఆయాశాఖల వారీగా జిల్లా అధికారులు చేయాల్సిన పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.

గ్రామాలాభివృద్ధిలో ఎంపీడీవోల పాత్ర కీలకం

గద్వాల, జనవరి18 : గ్రామీణాభివృద్ధిలో ఎంపీడీవోలు,ఎంపీవోల పాత్ర కీలకమని గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని కలెక్టర్ సంతోష్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో ఎంపీడీవోలు,ఎంపీవోలతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. గ్రామాల అభివృద్ధి ఎంపీడీవోలతో సాధ్యమన్నారు. ఈ సందర్భంగా మండలాల వారీగా జరుగుతున్న అభివృద్ధి పనులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గ్రామ పంచాయతీలో ప్రతి సమస్యకు ఎంపీడీవోలు, ఎంపీవోలు పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు. గ్రామాల్లో తాగునీరు,పారిశుధ్యం, నర్సరీల పెంపకం తదితర వాటిపై నిరంతర పరవేక్షణ పంచాయతీ కార్యదర్శులు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. 15రోజులకు ఒకసారి సమావేశం ఏర్పాటు చేసుకొని పనుల పురోగతిపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అపూర్వచౌహాన్, డీఆర్‌డీవో కాంతమ్మ, డీపీవో శ్యాంసుందర్ పాల్గొన్నారు.

కలెక్టర్‌ను సన్మానించిన మున్సిపల్ పాలకవర్గం

పెబ్బేరు, జనవరి 18 : జోగుళాంబ గద్వాల కలెక్టర్ సంతోష్‌ను పెబ్బేరు మున్సిపల్ పాలకవర్గం ఘనంగా సన్మానించింది. గురువారం గద్వాలలోని కలెక్టరేట్‌లో ఆయన చాంబర్‌లో కలిసిన చైర్మన్ కరుణశ్రీ, వైస్‌చైర్మన్ కర్రెస్వామి పుష్పగుచ్ఛం, శాలువాతో సన్మానించారు. గతంలో పెబ్బేరు మున్సిపాలిటీగా ఏర్పడినప్పుడు సంతోష్ మొదటి కమిషనర్‌గా విధులు నిర్వర్తించాడు. ఇప్పుడు ఆయన గద్వాలకు కలెక్టర్‌గా నియమితులైన సందర్భంగా వీరు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

దక్షిణ కాశీక్షేత్రంలో స్వచ్ఛభారత్

అలంపూర్, జనవరి 18: అయోధ్యలో ఈనెల 22వ తేదీన బాలరాముడు ఆలయం ప్రారంభోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా ఆలయాలను శుద్ధి చేయాలని ప్రధాని నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు గురువారం అలంపూర్ క్షేత్రంలోని నవ బ్రహ్మాలయాల పరిసరాలను విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శుద్ధి చేశారు. దేశం మొత్తం 500 ఏండ్లుగా ఎదురు చూస్తున్న పండుగ అని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి అన్నారు. ఈ పండుగను అందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు. 22వ తేదీన దేశంలో అతిపెద్ద పర్వదినం, శుభదినం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీకే స్నిగ్ధారెడ్డి, రామాంజనేయులు, రాజశేఖర్‌శర్మ, నాగమల్లయ్య, సంజీవరెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, రాములు, రంగస్వామి, రఘుగౌడ్, స్వాములు తదితరులు పాల్గొన్నారు.

బీచుపల్లి రామాలయంలో..

ఇటిక్యాల, జనవరి 18: బీచుపల్లి క్షేత్రంలోని కోదండ రామాలయంలో గురువారం వికాసతరంగిణి ఆధ్వర్యంలో స్వచ్ఛ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈనెల 22న, ఆయోధ్య రామమందిరంలో బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని పురస్కరించుకొని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపుమేరకు కార్యక్రమం చేపట్టినట్లు వికాస తరంగిణి సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఆలయ పరిసరాలను శుభ్రపరిచారు. కార్యక్రమంలో సభ్యులు సత్యం, మద్దిలేటి, కాంతారెడ్డి, అనంతరెడ్డి, సునీతమ్మ, ఈశ్వరయ్య, రవికుమార్, బీసన్న, సీతారామయ్యశెట్టి పాల్గొన్నారు.

పాఠశాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

గోపాల్‌పేట, జనవరి 18 : మండలంలోని చాకల్‌పల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను గురువారం అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఎంఈవో శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి పరిశీలించారు. పాఠశాలలో అభ్యాసన సామర్థ్యాలు (ఎఫ్ఎల్ఎన్), ఉన్నతి కార్యక్రమానికి సంబంధించిన రికార్డులను ఆయన పరిశీలించారు. విద్యార్థులతో పలు అంశాలకు సంబంధించి బోర్డుపై రాయించి, ప్రశ్నలు వేసి జవాబులు రాబట్టారు. ప్రతి నెలా 3వ శనివారం విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించాలని హెచ్ఎం స్వామిని ఆదేశించారు. అనంతరం ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించారు.



రికార్డులు పరిశీలిస్తున్న వనపర్తి అదనపు కలెక్టర్

ప్రైవేట్ క్లినిక్‌ల్లో సాధారణ కాన్పులు పెంచాలి

- డీఎంహెచ్‌వో జయచంద్రమోహన్

వనపర్తి, జనవరి 18 : జిల్లాలోని ప్రతి ప్రైవేట్ క్లినిక్‌ల్లో సాధారణ కాన్పులకే ప్రాధాన్యత కల్పించాలని డీఎంహెచ్‌వో జయచంద్రమోహన్ ఆదేశించారు. గురువారం జిల్లా డీఎంహెచ్‌వో కార్యాలయంలో ప్రైవేట్ క్లినిక్ వైద్యులతో డీఎంహెచ్‌వో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీ -సెక్షన్ తగ్గించాలని, గర్భిణులు ఆరోగ్యకరమైన గర్భధారణను కలిగి ఉండడానికి ప్రతిరోజూ 300-500 గ్రాముల కొవ్వు పదార్థాలు ఆహారంలో ఉండేలా చూసుకోవాలన్నారు. ఎక్కువగా నీరు తాగాలి, ప్రతి రోజూ ఆకుకూరలు, పాలుపండ్లు తప్పనిసరిగా తీసుకొనేలా వారికి వైద్యులు సూచన చేయాలన్నారు. గర్భిణులు శారీరక వ్యాయామం, యోగా , మెడిటెషన్ చేయాలన్నారు. కార్యక్రమంలో మాస్ మీడియా మధు, డాక్టర్లు ప్రత్యూష, మోహన్ పాల్గొన్నారు.

ప్రైవేట్‌వైద్యు లతో సమీక్షిస్తున్నడీ ఎంహెచ్‌వో

వైభవంగా శోభాయాత్ర

గద్వాలటౌన్, జనవరి 18 : అయోధ్యలో సీతారాముల విగ్రహాల ప్రాణప్రతిష్ఠను పురస్కరించుకొని ముడుపుల ఆంజనేయస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో చేపట్టిన సీతారాముల శోభాయాత్ర వైభవంగా సాగుతున్నది. ఈ నెల 16వ తేదీ నుంచి శోభాయాత్రను జిల్లా కేంద్రంలో చేపట్టారు. అందులో భాగంగా గురువారం వివిధ కాలనీల గుండా శోభాయాత్ర సాగింది. ఈ సందర్భంగా కాలనీవాసులు శోభాయాత్రకు ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులు ఇచ్చి ప్రత్యేక పూజలు చేశారు. పెద్ద అగ్రహారం, హౌసింగ్‌బోర్డు, పీజేపీ క్యాంప్, సోమనాద్రినగర్ తదితర కూడళ్ల గుండా యాత్రను నిర్వహించారు. అలాగే రామాలయాల్లో ఆలయాల నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శోభాయాత్ర ప్రాముఖ్యత, విశిష్టతను శ్రీపూర్ణ కృష్ణవేణి నదిహారతి సేవా సంస్థ అధ్యక్షుడు మురళీకృష్ణ వివరించారు. అలాగే 22వ తేదీ సాయంత్రం నిర్వహించే శోభాయాత్రకు అధిక సంఖ్యలో హిందూవులు తరలిరావాలని కోరారు.

ఘనంగా నాగ ప్రతిష్ఠల హోమం

మల్దకల్, జనవరి 18 : ఆదిశిలా క్షేత్రంలో వెలిసిన స్వయంభూ లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో గురువారం సుబ్రహ్మణ్య స్వామి, నాగప్రతిష్ఠ హోమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు ప్రసన్నాచారి, నరేశాచారి, ప్రాణేశాచారి, శ్రీధర్ అధ్వర్యంలో పుణ్యాహవచనం, దేవతా ఆహ్వానం, ధాన్యాధివాసం, వాస్తు హోమం కార్యక్రమాలను నిర్వహించారు.

నేడు సుభదేంద్ర తీర్థుల రాక

ఈ ప్రతిష్ఠాపనోత్సవాలకు శుక్రవారం గొబ్బూర్‌కు చెందిన సుభదేంద్ర స్వామి తీర్థుల వారు హాజరై కార్యక్రమాలను నిర్వహిస్తారని ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు తెలిపారు. అలాగే ఆలయంలో నూతనంగా నిర్మించిన సప్తాహ ద్వారాల్లో ద్వితీయ, నాలుగో ద్వారాలకు టేకు తలుపులు భక్తులు చేయించారు. వీటిని స్వామిజీ చేతుల మీదుగా ప్రారంభం చేస్తారాన్నరు. కార్యక్రమంలో శేషదాస వంశస్తులు దీరేంద్రదాస్, భీమసేనాచారి, మధుసూధనాచారి, రవిచారి, అరవిందరావు, బాబురావు, వెంకొబరావు, నాగరాజుశర్మ, చంద్రశేఖర్ రావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేసిన అధికారులకు కృతజ్ఞతలు

- సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ సోమేశ్వరమ్మ

చిన్నంబావి, జనవరి 18 : గ్రామాల్లో దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి కృషి చేసిన అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు అని ఎంపీపీ సోమేశ్వరమ్మ అన్నారు. మండలకేంద్రంలోని మండల సర్వసభ్య సమావేశాన్ని గురువారం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామస్థాయిలో ఎన్నో దీర్ఘకాలిక సమస్యలైన తాగునీటి, పారిశుధ్యం వంటి వాటి సమస్యలను పరిష్కరించేందుకు ప్రజాప్రతినిధులకు అధికారులు తోడ్పాటును అందించడం ఎంతో అభినందనీయమన్నారు. మండలంలోని వెల్టూరు, కాలూరు, చెల్లపాడు, అయ్యవారిపల్లి గ్రామాల్లో తాగునీటి సమస్య ఉందని ఈ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందని సభ దృష్టికి సర్పంచులు మద్దిలేటి, రామస్వామి తీసుకువచ్చారు. అందుకు ఎంపీడీవో రవినారాయణ స్పందిస్తూ తాగునీటి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని త్వరలోనే సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వెంకట్రామమ్మ, సింగిల్‌విండో చైర్మన్ నర్సింహారెడ్డి, వైస్ ఎంపీపీ పుష్పలత, సర్పంచులు, ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

ఎంసీహెచ్‌లో అసాంఘికకా ర్యకలాపాలు

- ప్రసూతికి వచ్చే వారి వస్తువులు మాయం
- సెక్యూరిటీ పర్యవేక్షణ లోపం
- పట్టించుకోని అధికారులు

వనపర్తి, జనవరి 18 : జిల్లా కేంద్రంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రంలో చోరీలు, అసాంఘిక కార్యకలాపాలు నిత్యం చోటు చేసుకుంటున్నా.. ఉన్నతాధికారులు వాటిపై చర్యలు తీసుకోవడం లేదు. కొంతమంది కాంట్రాక్ట్ సిబ్బంది తోటి సిబ్బందిపై పెత్తనం చెల్లాయిస్తూ వారికి నచ్చిన డ్యూటీలు వేస్తూ వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. రోగులకు మెరుగైన వైద్యం అందిస్తున్నా.. ఇటువంటి ఘటనలతో వారు బేజారవుతున్నారు. ప్రసూతికి వచ్చిన వారి వస్తువులు, ఫోన్లు ఇప్పటి వరకు వందకు పైగా చోరీ అయిన వాటిపై చర్యలు తీసుకలేకపోతున్నారు. మెరుగైన వైద్యం అందుతుందన్న ఆలోచనతో సుదూర ప్రాంతాల నుంచి ఇక్కడి రోగులు, గర్భిణులు ఇక్కడికి వస్తున్నారు. ఇవే కాక దవాఖానలో నైట్ డ్యూటీలో సిబ్బంది కొన్ని అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు కిందిస్థాయి సిబ్బంది బాహాటంగా చర్చించుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. దీనిపై ఎంసీహెచ్ ఆర్ఎంవో బంగారయ్యను వివరణ కోరగా వస్తువులు పోయిన సందర్భాల్లో వాటిని గుర్తించి తిరిగి ఇప్పించాం. మరిన్ని ఘటనల విషయం ఇప్పుడిప్పుడే తెలుస్తోంది. వాటిపై ఉన్నత అధికారులకు సమాచారం అందించి, ఇటువంటి ఘటనలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.

త్వరలో మరుగుదొడ్లు వినియోగం లోకి..

నాలుగు నెలల కిందట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఎంసీహెచ్ ఆవరణలో రోగులకు, వారి బంధువుల కోసం నిర్మించిన మూత్రశాలలు వినియోగంలోకి తీసుకరాకపోవడంతో దవాఖానకు వచ్చే వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దీనిపై మున్సిపల్ కమిషనర్ విక్రమసింహారెడ్డిని ఫోన్‌లో సంప్రదించగా ఎన్నికల ముందే పూర్తి చేశామని , ఎన్నికల కోడ్‌తో ప్రారంభించలేకపోయాం..త్వరలోనే ప్రారంభించి వినియోగంలోకి తీసుకొస్తామన్నారు.

ఎంసీహెచ్ దవాఖాన

జీపీ భవనం ప్రారంభం

వీపనగండ్ల, జనవరి18 : మండలంలోని బొల్లారం గ్రామంలో రూ.20లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనంతోపాటు రూ.10లక్షలతో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవనాన్ని ఎక్సైజ్, పర్యాటక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాపాలన కార్యక్రమాన్ని పారదర్శకంగా అమలు చేసే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కతలప్ప, తాసీల్దార్ వరలక్ష్మి, సర్పంచ్ పద్మ, ఎంపీటీసీ కవిత నాయకులు సుదర్శన్‌రెడ్డి, రఘునాథ్‌రెడ్డి, నారాయణరెడ్డ